ప్రభాత
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 17 అక్టోబర్ 2025

## రాష్ట్రస్థాయి పరీక్షల్లో సంబేపల్లి విద్యార్థులు

**సంబేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి వారాధి ఫౌండేషన్ పరీక్షల్లో సంబేపల్లి విద్యార్థులు గురువారం సంబేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వారాధి ఫౌండేషన్ ఆన్లైన్ వ్యాసరచన పోటీలలో ఆ పాఠశాల విద్యార్థులు ముగ్గురు పాల్గొన్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు డాక్టర్ మోహన్ కందా అధ్యక్షతన నిర్వహించ బడుతున్న ప్రభుత్వ సంస్థ అయిన వారాధి ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి వార్షిక పోటీలను నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతి ప్రధానం చేస్తారని అన్నారు ఈ వ్యాసరచన పోటీలలో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మోనిక చిలకమ్మ తరుణ్ అను ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 57 టీములుగా పరీక్షల్లో పాల్గొన్నట్లు తెలిపారు మీరు ఆన్లైన్ ద్వారా సమర్పించిన వ్యాసరచనలను వారాధి ఫౌండేషన్ వారు మూల్యాంకనం జరిపి రెండు రోజులలో విజయాలను ప్రకటించి నగదు బహుమతిని ప్రధానం చేస్తామన్నారు.

## పారిశుద్ధపనులపై దృష్టి సారించండి : జడ్పీ సీఈవో

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామాలలో పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని జెడ్పి సీఈవో ఓబులమ్మ పేర్కొన్నారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా రికార్డులు పనుల నివేదికలు పరిశీలించారు అనంతరం పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించి కుంటు పడకుండా గ్రామాలు శుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు అంతే కాకుండా తడి పొడి చెత్తలను డంపింగ్ యార్డుకు మార్చేటట్టు చూడాలన్నారు గ్రామాలు ఎక్కడే గాని మురికి కుంటలు చెప్తా కనిపించకూడదు అన్నారు పంచాయతీ సెక్రెటరీ గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య పంచాయత్ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలందరికీ లబ్ధి





**రాయచోటి, అక్టోబర్ 16: ప్రభాతవార్త**

వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ (బంగ్లా) వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, జిల్లా అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ర్యాలీ భాగంగా ప్రజలందరికీ జీఎస్టీ 2.0 వల్ల కలిగే లబ్ధి గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు."ఒక దేశం – ఒక పన్ను" అనే సిద్ధాంతంతో కేంద్ర ప్రభుత్వం 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు అమలులోకి వ స్తున్న జీఎస్టీ 2.0 దేశంలోని అతిపెద్ద ఆర్థిక సంస్కరణలలో ఒకటని తెలిపారు. దీని ద్వారా 99 శాతం వస్తువులపై పన్ను రేట్లు తగ్గి ప్రజలకు లాభం చేకూరుతుందని వివరించారు. గతంలో 18 లేదా 12 జీఎస్టీ ఉన్న వస్తువులకు ఇప్పుడు 5 లేదా 0 జీఎస్టీ అమలవుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు రూ.8,000 కోట్లు ఆదాయం తగ్గినప్పటికీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్కరణకు అంగీకారం తెలిపిందని అన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రజల చేతుల్లోనే డబ్బు మిగిలి, వారందరికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. జీఎస్టీ 2.0 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అనే కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి వారం వేర్వేరు ఇతివృత్తాలతో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వివరాలను తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పాత మరియు కొత్త రేట్లు సులభంగా తెలుసుకోవచ్చని, ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించాయని, ప్రజలందరూ తగ్గిన పన్ను రేట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జి. రవి, అసిస్టెంట్ కమిషనర్ ఎస్. సౌమ్య, వివిధ కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్తి మ్యానుఫ్యాక్టరింగ్ క్లస్టర్‌కు ప్రధాని

# రూ.2136 కోట్లతో శంకుస్థాపన



కర్నూల్లో వర్చువల్‌గా కడప కొప్పర్తి మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌కు శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోడీ

**రాజంపేట,అక్టోబర్16 ప్రభాతవార్త**

కడప పారిశ్రామిక ప్రగతిలో నూతన అధ్యాయానికి ప్రధాని మోడీ నాంది పలికారు. గురువారం లాంఛనంగా కర్నూలు జిల్లా పర్యటన భాగంగా వర్చువల్ గా కడప కొప్పర్తి మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ యూనిట్కు ప్రధాని మోడీ2,136 కోట్ల వ్యయంతో తో పారిశ్రామిక కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అలాగే కడప, నెల్లూరు సరిహద్దు నుంచి సిఎస్ పురం వరకు 41 KM మేర 2 వరుసల హైవే, కమలాపురం వద్ద పాపాఘ్ని నదిపై నిర్మించిన వంతెనను ప్రధాని ప్రారంభించారు.

## అదృశ్యమైన మెడికల్‌స్టోర్ నిర్వాహకుడి మృతదేహం లభ్యం

### విషాదంగా మారిన అదృశ్యం కేసు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



మదనపల్లెలో గత నెల 27న అదృశ్యమైన మెడికల్ స్టోర్ నిర్వాహకుడు మృతదేహం లభ్యమైంది. పుంగనూరు మండలం యాతాలవంక సమీపంలోని హంద్రీ నీవా కాలువలో మృతదేహం పడి వుండటం గమనించిన స్థానికులు పుంగనూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన వ్యక్తి మెడికల్ స్టోర్ నిర్వాహకుడు శ్రీకాంత్‌దిగా గుర్తించారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని రామగోపాల్‌నాయుడు వీధికి చెందిన శ్రీకాంత్ (53) చిత్తూరు బస్టాండ్ వద్ద గాయత్రి మెడికల్స్ దుకాణంను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతనికి భార్య గాయత్రి, కుమారుడు, కుమార్తె వున్నారు. శ్రీకాంత్ గత నెల 27వ తేది సాయంత్రం ద్విచక్రవాహనంలో ఇంటి నుంచి వెళ్ళాడు. అనంతరం అతను తిరిగి ఇంటికి రాలేదు. రెండురోజులపాటు అతని కోసం పలుచోట్ల గాలించిన భార్య గాయత్రి ఆచూకి లేకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేస్తుండగా శ్రీకాంత్ ద్విచక్రవాహనం పట్టణ శివారులోని చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద గుర్తించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి హంద్రీనీవా కాలువలో తనిఖీలు చేయించారు. అచూకి తెలియకపోవటంతో వివిధకోణాల్లో గాలింపులు చేపడుతుండగా, గురువారం పుంగనూరు మండలం యాతలవంక సమీపంలోని హంద్రీనీవా కాలువలో మృతదేహం వుండటం గుర్తించారు. మృతదేహం శ్రీకాంత్‌దిగా గుర్తించారు. శ్రీకాంత్ అదృశ్యం కేసు చివరకూ విషాదంగా మారింది. శ్రీకాంత్ మరణవార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రిమార్చురీకి తరలించారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ పెట్టి ఎక్కడికైనా వెళ్లాడా, లేక అత్మహత్యకు పాల్పడ్డాడా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ అచూకి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

## విద్యా, వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేస్తే

# సత్ఫలితాలు సాధించవచ్చు

**రాయచోటి అక్టోబర్ 16: ప్రభాతవార్త**

విద్యా, వైద్య, శిశు సంక్షేమ శాఖలు అతి ముఖ్యమైనవని వీరంతా కలసి సమన్వయం తో పని చేసి సత్ఫలితాలు దిశగా జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళాలని పేర్కొన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని "ఆరోగ్యవంత మైన మహిళా శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాది" అనే అంశం తో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జిల్లా లో ఒక నెల పాటు నిర్వహించి జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి లోని సుధా కన్వెన్షన్ హాల్ నందు మాసోత్సవాల ముగింపు కార్యక్రమం లో ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో జరిగే పోషణ అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్య వంత మైన మహిళా శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాది" అనే అంశం పైన దాదాపు ఒక నెల నుంచి ఈ పోషణ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒక జాతీయ స్థాయి కార్యక్రమం ప్రతి సంవత్సరం ఒక నెల పాటు ఈ పోషణ అభియాన్ కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో జరుపుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ప్రతి సంవత్సరం ఒక్కొక్క థీమ్స్ మీద ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నాయని ఈ సంవత్సరం దీనికి కొన్ని థీమ్స్ సెలెక్ట్ చేయడం జరిగిందని ఇందులో భాగంగా పిల్లలలోఉబకాయం ఉండడం, మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఏ విధంగా ఆరోగ్య సమస్యలు రావచ్చు దీని గురించి ఈ ఇయర్ థీమ్ పెట్టడం జరిగిందని తర్వాత ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ చిన్న వయస్సులో పిల్లల్ని ఎలా బాగా చూసుకోవాలి. ఏ విధంగా వారికి మంచి ఎడ్యుకేషన్ మరియు ఆహారం దాన్ని మనకి ఏ విధంగా మంచి పోషణ అందిస్తుంది, దీని గురించి ఈ సంవత్సరం థీమ్ పెట్టడం జరిగింది. ఈ ఏరియాలో పండుతున్న క్రాప్స్ కానీ, కూరగాయలు, ఫ్రూట్స్ అవన్నీ మనం తింటే ఈ ఏరియాకి ఉన్న అనుకులతను వాతావరణ ప్రకారం మనకి ఒక మంచి పోషణ దీని ద్వారా దొరుకుతుందని తెలిపారు. గతం లో పార్వతీపుర, మన్యం జిల్లాలు ఏర్పడిన తరువాత అక్కడ అనుభవాన్ని పంచుకుంటూ..అక్కడ 1000మంది పిల్లలు పుడితే వారిలో దాదాపు 25 మంది పిల్లలు పౌష్టికాహార లోపం వల్ల పుట్టిన సంవత్సరం లోపు చనిపోతున్నారని తెలియజేసారు. దీనికి రకరకాల కారణాలతో ముఖ్యంగా బరువు తక్కువుగా ఉండటం, తల్లి గర్భం దాల్చిన సమయం లో ప్రతి రోజు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార లోపం మరియు వారికీ 9 నెలల పాటు అందించాల్సిన వైద్య సదుపాయాలు అందకపోవడం తదితర కారణాలే కాకుండా డెలివరి సమయం లో ప్రతి నెలలో దాదాపు మాత శిశు మరణాల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటం గమనించడం జరిగిందని తెలిపారు. వీటి అన్నిటికి పరిష్కారం ఇలాంటి కార్యక్రమాలను క్రింది స్థాయికి తీసుకువెళ్లి అవగాహన కల్పించడం ముఖ్యమని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యా, వైద్య, శిశు సంక్షేమ శాఖలు అతి ముఖ్యమైనవని వీరంతా కలసి సమన్వయం తో పని చేసి సత్ఫలితాలు దిశగా జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళాలని సూచించారు. ఈ నెల రోజులు పాటు 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చక్కగా నిర్వహించిన జిల్లా సిబ్బంది కి మరియు అంగన్ వాడి కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ వారిచే మొమెంటో లను అందించారు. ఆ్ననతరం కొంత మంది స్త్రీలకు గర్భిని ఆహ్వానం శ్రీమంతం కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మొదటగా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన సేల్ఫీ పాయింట్ వద్ద ఫోటో తీసుకోని ఆనంతరం ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ పిడి హైమవతి, నగర పాలక సంస్థ కమిషనర్ రవి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరమ్మ, జి.సి.డి.వో మాధవి, అంగన్వాడి, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదా దేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆలయ పూజారి వీరేశ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునండి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, అలాగే సాయంత్రం ఉగాది హోటల్ యజమాని కల్లూరు వెంకటసుబ్బారెడ్డి సతీమణి అనసూయ పెళ్లిరోజు సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చనతోపాటు పలు రకాల విశేష పూజలను వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిర్వహించారు, వారికి ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ మరియు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాండ్ల విజిత కుమారి, మాదాపూర్ రమణ పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధి పంచాయతీ నిధులు వినియోగంపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డయ్య తెలిపారు మండలంలోని పంచాయతీ సెక్రెటరీ డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్పంచులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు గ్రామాలు అభివృద్ధి గ్రామాల అభివృద్ధి నిధులు వినియోగం రెండు రోజులు పాటు 17 18 స్థానిక ఎంపీడీవో సభ వాన మందు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు

## మొబైల్ మరియు ఇంటర్నెట్ పై విద్యార్థులకు అవగాహన,

**మైదుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మైదుకూరు మండలం లోని జివి సత్రం స్థానిక శివ చైతన్య స్కూలు నందు విద్యార్థిని విద్యార్థులతో అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి సైబర్ క్రైమ్, ట్రాఫిక్, సోషల్ మీడియా వినియోగం, మొబైల్ మరియు ఇంటర్నెట్ పై అవగాహన తోపాటు భవిష్యత్తులో చదువులో బాగా రాణించాలని విద్యార్థులకు సూచించారు.

### వాహనాలను తనిఖీ చేసి కౌన్సిలింగ్ చేయడం జరిగింది.

మైదుకూరు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వాహనాల తనిఖీ చేసి ఆటో డ్రైవర్లకు రికార్డ్స్ మరియు యూనిఫామ్ కచ్చితంగా ఉండాలని లేనిచో ఆటోలో ఎక్కించుకోకూడదని కౌన్సెలింగ్ ఇవ్వడం తోపాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని రహదారిపై ఎక్కడపడితే అక్కడ నిలపకూడదని నిబంధనలు అతిక్రమిస్తే ఫైన్ తో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నమయ్య కళావేదికను ప్రారంభించిన జిల్లా ఉప విద్యాధికారి

**రాజంపేట,అక్టోబర్16 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల లో సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో దాతల సహకారంతో నిర్మించిన "శ్రీ అన్నమయ్య కళావేదిక "ను అన్నమయ్య జిల్లా ఉప విద్యాధికారి ఎల్ .నాగయ్య గురువారం ప్రారంభించారు. నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె జయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతమైన హెడ్మాస్టర్ పాఠశాలలో ఉంటే ఈ విధంగా పాఠశాల అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. ఈ వేదిక నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన దాతలు విశ్వనాథ్ నాయుడు , బి .అచ్యుత, ఏ. రమణయ్య, వీర ప్రసాద్ లను జిల్లా విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. సభా కార్యక్రమం అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ .నాగయ్య పరిశీలించారు. భోజనం బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంఈఓ1 కే. రఘునాథ రాజు. ఎంఈఓ 2 డి. సుబ్బరాయుడు, పుల్లంపేట ఎంఈఓ జి చక్రధర్ రాజు పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుపై ఎగ్జిబిషన్ స్టాల్స్

**రాయచోటి, అక్టోబర్ 16: ప్రభాతవార్త**



ఈనెల 17 నుండి మూడు రోజులపాటు రాయచోటి జూనియర్ కళాశాల గ్రౌండ్లో జీఎస్టీ తగ్గింపు పై ఎక్సిబిషన్ స్టాల్స్ ఫుడ్ కోర్టు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఈనెల 17, 18 మరియు 19 తారీకులలో రాయచోటిలోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో ... ప్రతిరోజు సాయంత్రం 05 గంటల నుండి 09 గంటల వరకు ఎగ్జిబిషన్ స్టాల్స్, ఫుడ్ కోర్టు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించబడును. అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమాలకు విచ్చేసి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన పెంచుకొని, వస్తువుల మరియు సేవల పై జిఎస్టి తగ్గింపును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమం లో జిల్లా లో పనిచేయుచున్న ఉద్యోగులు, విద్యార్థులు అందరూ తమ కుటుంబాలతో హాజరై ఏర్పాటు చేయబడిన స్టాల్ ల యందు తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసి ప్రత్యేక తగ్గింపు ధరల ప్రయోజనాన్ని పొందాలని తెలియజేశారు.



## బాణాసంచా దుకాణాదారులు నిబంధనలు పాటించాలి

**సిద్దవటం అక్టోబర్ 16 ప్రభాతవార్త**

దీపావళి పండగ ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని బాణాసంచా దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మండల ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయించే దుకాణదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ప్రతి వ్యాపారస్తుడు తాసిల్దార్, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతుల తో పాటు అవసరమైన లైసెన్సు తప్పనిసరిగా పొందాలని సూచించారు నిర్మానుష ప్రాంతాలలో మాత్రమే టపాసుల దుకాణాలు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కాకుండా గ్రామానికి దూరంగా ఉన్న నిర్మానుష ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ప్రజల భద్రత దృశ్య ఇది అత్యంత ముఖ్యమని ప్రతి దుకాణంలో నీరు, ఇసుక, అగ్గిమాపక సౌకర్యాలు అందుబాటులో ఉండాలని తెలిపారు నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మాలమహానాడు ఇన్‌చార్జ్‌గా అంబరీష్

రామసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గ మాలమహానాడు ఇన్‌చార్జ్‌గా అంబరీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎలువానెల్లూరు గ్రామ పంచాయితీ గజ్జిగంగనపల్లెకు చెందిన టి.అంబరీష్‌ను కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవీబాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ పదవిని అప్పగించిన యమలా సుదర్శనం, గుండా మనోహర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పీఠానికి మఠానికి తేడా తెలియని వ్యక్తులు కూడా మాట్లాడడం బాధాకరం..

### బ్రహ్మ పదం పీఠాధిపతి కృష్ణమాచార్య

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 16, ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠం భవిష్యత్ పీఠాధిపతి ఎంపికపై కడపలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం శ్రీనివాసుల స్వామి మాట్లాడడం మాకందరికీ విస్మయానికి గురిచేసిందని బ్రహ్మ పదం పీఠాధిపతి కృష్ణమాచార్య అన్నారు. ఆయన గురువారం బ్రహ్మం స్వామి పార్కు నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పీఠానికి మఠానికి తేడా తెలియని వ్యక్తులు కూడా భవిష్యత్ పీఠాధిపతి గురించి మాట్లాడడం మాకు చాలా బాధాకరమన్నారు.మఠంలో ఉండేటటువంటి సాంప్రదాయాలు ఏమిటి,ఇప్పటికీ ఎనిమిది తరాలు మారాయని 11 మంది పిఠాధిపతులు మారారని,ప్రస్తుతం రాబోయే పీఠాధిపతి ఎంపికలో ఎన్నో ట్విస్టులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. దివంగత వెంకటేశ్వరస్వామి శివైక్యం చెందిన తర్వాత తదుపరి పీఠాధిపతి ఎంపికపై ఆనాడు ఎంతో కులంకుశంగా అధ్యయనం చేసి తదుపరి పీఠాధిపతిగా అందరి అనుమతితో వెంకటాద్రి స్వామిని ఎంపిక చేయడం అనేది ఆనాడే జరిగిపోయిందని ఆయన అన్నారు. మారుతీ మహాలక్ష్మి ఫిట్ పర్సన్ గురించి నాలుగు,ఐదు సార్లు కోర్టుకు వెళ్లారన్నది అవాస్తవం అన్నారు.కేవలం ఫిట్ పర్సన్ గురించి ఒక్కసారి మాత్రమే మారుతీ మహాలక్ష్మమ్మ కోర్టు మెట్లెక్కారని మిగతా సమయం అంతా వారి కుమారుడు గోవిందస్వామిని మఠాధిపతిగా నియమించుకోవడానికి ఆమె ప్రయత్నం చేసినట్లు ఆయన విమర్శించారు. ఒక స్క్రిప్టును ఎవరో రాసిస్తే ఆ రాసిన దాన్ని మీరు బహిరంగంగా చదవటం అనేది చాలా బాధాకరమన్నారు. ఇక్కడి సాంప్రదాయాలు తెలుసుకోకుండా సాధువు అనే ముసుగులో వచ్చి,ఎవరినో మెప్పించడానికి,వారికి నచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదన్నారు. భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని అయినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లోనే మఠాధిపతి ఎంపిక గురించి మీరు విమర్శించడం మీకు తగునా అని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన మఠంలో తదుపరి పీఠాధిపతి ఎవరు అనేది ఆయనకు తెలియకుండా ఉంటుందా దాని గురించి మీరు మాట్లాడటాన్ని అది మీ అజ్ఞానానికే వదిలేస్తున్నామన్నారు.అయినా మఠాధిపతి విషయంలో మీ జోక్యం అవసరం లేదని ధార్మిక పరిషత్ చూసుకుంటుందని ఆయన స్పష్టంగా తెలియజేశారు.ఇలాంటి వ్యాఖ్యలు అనేది భక్తులు యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉంటాయన్నారు.ఏపీ సాధు పరిషత్ వారికి ప్రత్యేకించి ఇతరులకు కూడా విశ్వ ధర్మ పరిషత్ వేదిక ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా కృష్ణమాచారి గా నేను చెప్పడం ఏమంటే ఈ మాసం 28వ తారీఖున ఏర్పాటు చేయు మఠాధిపతి అంశంపై ఇరు రాష్ట్రాల గురుదేవుల భక్తులు వచ్చి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.ఈ ఆలయానికి ఈ దేవాలయానికి ఉన్న వ్యత్యాసం ఏమిటి, మఠము ,పీఠము అనే వ్యత్యాసము తెలియకుండానే మీరు మాట్లాడుతున్నారే తప్ప కందిమల్లాయపల్లె పుర సంస్థానం అనేది ఒక మఠము అనే తేడా తెలియకుండా మాట్లాడడం అవివేకమన్నారు. గోవిందస్వామి వ్యాకరణం చదువుకున్నాడు,సంస్కృతము చదువుకున్నాడు అనేది ఎంతో గర్వకారణం అని అది ఆయనకు ఎప్పటికైనా ఉపయోగపడుతుందని అన్నారు.సనాతన ధర్మమని మీరు మాట్లాడుతున్నారని మరి అవన్నీ పరిగణలోకి తీసుకుంటే ఇక్కడ ఇక్కడి ఆచార వ్యవహారాలు మీరేమైనా తెలుసుకొని మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు.గురుదేవుల సన్నిధానంలోకి మేము వచ్చి ఇక్కడి భక్తుల మనోభావాలు తెలుసుకొని గత నాలుగు సంవత్సరాలుగా న్నుచి ప్రభుత్వం, వ్యవస్థలు,దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన వ్యవస్థలన్నీటితో కూడా సంఘటితమై పనిచేస్తూ భవిష్యత్ పీఠాధిపతి కై ఎంతో కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి,తిప్పన మాధవ నాయుడు,బోలా శ్రీనివాసులు,ఇటుకల రవి కుమార్,అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, ఇటుకల ఈశ్వరయ్య,ఇటుకల ఓబులేసు, భాష,ఆకుల కొండయ్య,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 16 ప్రభాత వార్త :

ప్రొద్దుటూరు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి గురువారం పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ సరోజమ్మ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా బొల్లవరం వార్డు ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసికొని వచ్చి 5 కళాశాలల నిర్మాణం పూర్తి చేసి, మిగిలిన వాటిని కూడా కొంత వరకు నిర్మిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటి నిర్మాణం పూర్తి చేయకుండా, పిపిపి విధానం అంటూ ప్రవేట్ పరం చేస్తున్నారని వివరించారు. దీని వలన విద్య ప్రవేట్ పరం అయ్యి పేద, మధ్య తరగతి విద్యార్థుల డాక్టర్ కల కల్ల అవుతుందని తెలిపారు. కావున ఈ విధానాన్ని త్రిప్పికొట్టే చర్యలలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతకాలతో ప్రభుత్వానికి నిరసన తెలపాలని సూచించారు. కాగా బొల్లవరం ప్రజల నుండి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు సన్నల మల్లికార్జున రెడ్డి, కందుల కిరణ్ కుమార్ రెడ్డి, కోనేటి శివశంకర్ రెడ్డి ఓబుళరెడ్డి, చాడా రామకృష్ణారెడ్డి, చాడా లక్ష్మి రెడ్డి, చాడా చంద్ర ఓబుళరెడ్డి, యత్తపు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి హెచ్‌ఎం సేవలు ప్రశంసనీయం

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



ఆదర్శ ప్రాథమిక పాఠశాల రామేశ్వరంలో ఎస్‌పి హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న పి. రామచంద్రారెడ్డి అంతర్ జిల్లా బదిలీలల్లో ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల కు బదిలీ అయిన సందర్భంగా పాఠశాల పిఎస్ హెచ్‌ఎం సౌజన్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యా శాఖ అధికారులు పి. వెంకటయ్య, ఎ. కొండిశెట్టి లు మాట్లాడుతూ వృత్తినే దైవంగా బావిస్తూ రామచంద్రారెడ్డి ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం చాలా సంతోషించదగ్గవిషయమన్నారు. ముత్తుముల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామచంద్రారెడ్డి తను పనిచేసిన గ్రామంలోనే నివాసం ఉండి ఉదయం, సాయంకాలం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యలో వెనుక బడిన వారిలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు బి. బాలరాజు, కె. పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, లక్ష్మిదేవి, ఉపాధ్యాయులు జయరాములు జయలక్ష్మి, విజయభాస్కర్ రెడ్డి, ప్రవీణ్, గురయ్య, బాల చెన్నయ్య, శరత్ రాంప్రసాద్, మస్తాన్ వలి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి వీడ్కోలు తెలిపిన మై ఫోర్స్ మహేష్



మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త.

కర్నూల్ లో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి ఏపీఐఐసి డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మహేష్ వీడ్కోలు పలికారు. ప్రధానమంత్రి మోడీ రాష్ట్రం లో పర్యటించిన సందర్భంగా డాక్టర్ మై ఫోర్స్ మహేష్, పవన్ కళ్యాణ్ తో కలిసి బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీకి బయలుదేరిన మోడీకి డాక్టర్ మహేష్ వీడ్కోలు పలికారు.

## క్యాలీఫ్లవర్ పకోడీ

**కావలసిన పదార్థాలు :** చిన్నగా తుంచిన క్యాలీఫ్లవర్ పూలు-రెండు కప్పులు, శనగపిండి-కప్పు, ఉప్పు, పసుపు-పావు చెంచా చొప్పున, అల్లం వెల్లుల్లి ముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు చారెడు,కచ్చాపచ్చాగా నూరిన పచ్చిమర్చి-చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ఒక పాత్రలో శనగపిండి,ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూరిన పచ్చిమర్చి, కొత్తిమీర తరుగు వేసి కొద్దికొద్దిగా నీళ్ల పోస్తూ కొంచెం గట్టిగా కలుపుకోవాలి. చిన్నగా తుంచిన కాలీఫ్లవర్ పూలను పిండిలో ముంచి తీసి కాగిన నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. కమ్మటి క్యాలీఫ్లవర్ పకోడీ చిన్నా పెద్దా అందరికీ నచ్చుతాయి.

## వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..



అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు జుంకీ అయ్యంగార్. మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.

ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరునవ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజైనుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్ తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఓర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ.



## పర్యావరణానికి మేలు చేస్తూనే..




తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారణాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది అషితా సింఘాల్. పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే!

ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'ఫైవాండ్ స్టూడియో' ప్రారంభించింది. 'సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజీల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.



## ఆమె ఇరవై యేళ్ల కళ ఓ సినిమా !



చెన్నెబోయిన వెంకట నరసమ్మ.. సాధారణ పల్లెటూరి మహిళ.. **పేదరికంతో చదువుకోలేకపోయినా.. తెరపై అనుబంధాలు, ఆప్యాయతల్ని చూసి సినిమాపై ఇష్టం పెంచుకుంది. ఊరుదాటి వెళ్లకపోయినా.. ప్రపంచమంతా చూసే చిత్రం తీయాలనుకుంది. అందుకోసం రెక్కలు ముక్కలు చేసుకుంది. ఒక్కొక్క రూపాయి కూడబెట్టింది. 90 లక్షలు పోగేసింది.. ఎలాగైతేనేం.. తీసేసింది !**

అదీ దురాచారానికి బలైన స్త్రీల జీవితాల్ని ప్రశ్నిస్తూ.. అదెలానో.. ఆ కథేంటో ఆమెనే కనుక్కుంటే పోలా.. !

ఏంటీ నువ్వు సినిమా తీస్తావా.., అసలు సినిమా తీయడానికి ఎన్ని డబ్బులు కావాలో తెలుసా.. అని అంతా హేళన చేసినవారే. ఎంత చెప్పినా నేను అదే పాట పాడుతున్నా అని కోపంతో మా పెద్దబ్బాయి ఇంట్లోనుంచి వెళ్లిపోయాడు.

అసలీ పిచ్చి.. కనిగిరి శ్రీనివాసా హాలులో బ్రహ్మంగారి జీవిత చరిత్ర చూసినప్పటి నుంచి మొదలైంది. అప్పటికి నా వయసు పదకొండేళ్లు. అప్పట్నుంచి అమ్మని రెండు రూపాయలు అడగడం, చద్ది మూటకట్టుకుని ఫ్రెండ్స్‌తో నడుచుకుంటూ వెళ్లి సినిమాలు చూసి రావడం.. ఇదే పని. పొట్టేలు పున్నమ్మ, చిన్నమామయ్య.. ఇలా చాలానే చూశా. పద్నాలుగేళ్లకు పెళ్లయ్యింది. అత్తగారిది కొనకనమిట్ల దగ్గర పెదరికట్ల. మావారు వెంకటేశ్వర్లు రైతు. తరవాత ఆయనతో కలిసి'పుట్టింటికి రా చెల్లి' సినిమాకి వెళ్లి బోరున ఏడ్చా. అప్పుడే ఎలాగైనా అలాంటి ఓ సినిమా తీయాలనుకున్నా.

**ఎంతున్నాయో తెమ్మన్నారు!...** సినిమా నిర్మాణానికి డబ్బులు దాయాలని ఓ పెద్ద డిబ్బీకొని తెచ్చా. అప్పటికి మాకు మూడెకరాల పొలం, 70 గొర్రెలు, మేకలు, 30 గేదెలు ఉండేవి. వ్యవసాయం చేస్తూ, పశువుల్ని చూసుకుంటూ.. పాలు అమ్మేదాన్ని. ఇలా వచ్చిన డబ్బుల్లో సగం ఇంటి ఖర్చులకు ఉంచి మిగిలినవి డిబ్బీలో వేసేదాన్ని. ఇలా ఇంట్లో తెలియకుండా గత ఇరవై ఏళ్లుగా వందా రెండొందలూ వెయ్యి చొప్పున అందులో వేస్తూ వచ్చా. మాటిమాటికి సినిమా గురించే మాట్లాడుతుంటే ఓసారి మా ఇంటాయనకీ అబ్బాయికీ విసుగొచ్చి ఎంత దాచావో తీసుకురా..

సినిమా తీయడం అంటే మాటలనుకుంటున్నావా అన్నారు. వెంటనే ఆ కుండను పగలకొట్టి లెక్కపెడితే రూ.29 లక్షలు పైనే ఉన్నాయి. అది చూసి వాళ్లు షాకయ్యారు. ఆపై నా దృష్టి మరల్చడానికి అవి సరిపోవన్నారు. దీంతో మళ్లీ సంపాదనలో పడ్డా. కూలికి వెళ్లా, చెరకు రసం అమ్మా, టిఫిన్ బండి పెట్టా. చివరికి కొవిడ్ సమయంలో మా ఊరి కొండ అంచున రాగి సంగటి హోటల్ ఏర్పాటు చేశా. నా లక్ష్యం ఒకటే సినిమా తీయాలి. నేనిక పట్టు వదలడం లేదని మా అబ్బాయి కోపగించి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎలాగోలా తన స్నేహితుల సాయంతో నా బిడ్డ ఆచూకీ తెలుసుకున్నా. ఏదో విధంగా సర్దిచెప్పా. చివరికి వాడి మనసు మారింది. నేను కోరుకున్నట్లు సినిమా తీయడానికి అంగీకరించాడు. నా ఊహలకు తగ్గట్లు ఓ కథ రాశాడు. తరవాత హైదరాబాద్‌కి వెళ్లి.. సినీ పరిశ్రమలో చిన్నచిన్న ఉద్యోగాలెన్నో చేశాడు. స్టూడియోలచుట్టూ తిరిగి ఎందరో దర్శకుల్నీ నిర్మాతల్నీ కలిశాడు.

**ఎన్ని పనులు చేశానో...** చివరికి నటుడు రవిబాబుని కలిస్తే.. కథంతా విని సినిమా తీయడానికి అంగీకరించారు. సంతోషంతో నేనూ వెళ్లి ఆయన్ని కలిశా. నా పట్టుదలకు ఎంతో ముచ్చటపడ్డారు. తరవాత కొన్నాళ్లకు షూటింగ్ మొదలైంది. అయితే, నేను అనుకున్నట్లు ఆ డబ్బులూ సరిపోలేదు. దీంతో ఉన్న పొలాన్నీ అమ్మేశా. ఆ మొత్తమూ చాలక పుస్తెలనూ ఇచ్చేశా. మహిళా పాత్రలు బలంగా ఉంటే నాకు ఇష్టం. చదువు లేకపోయినా, సినిమా పరిజ్ఞానం ఎప్పటికప్పుడు పెంచుకున్నా. తెలంగాణలో దేవదాసీ వ్యవస్థలాగానే ఒకప్పుడు కోస్తాంధ్రలో మాతంగి ఆచారం ఉండేది. చాలాసార్లు వాళ్లని దగ్గర నుంచి చూశా. వాళ్ల పరిస్థితికి బాధపడేదాన్ని. ఇప్పుడు ఆ వ్యవస్థ మనుగడలో లేదు. కానీ వాళ్ల జీవితాల్లో నేటికీ మార్పులేదు. అందుకే, ఈ దురాచారానికి వ్యతిరేకంగా రాసుకున్న కథతో సినిమా తీశాం. 'స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' పేరుతో త్వరలో విడుదల కానుంది. రవిబాబు ప్రధాన పాత్రలో కనిపించను న్నారు. నిర్మాతగా నా పేరూ తెరపై కనిపిస్తుంది. మా అబ్బాయి వెంకట రవీంద్రనాథ్.. దీనికి దర్శకుడు. ప్రస్తుతం విడుదల పనులు జరుగుతున్నాయి. సినిమాకోసం నేను హోటల్ కట్టేస్తే ఎలా? అందుకే, ఆ పనుల్లో మా ఆయనా అబ్బాయీ ఉంటే.. నేనిక్కడ వండి వడ్డిస్తున్న

## అందానికి గులాబీ..



రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయితే సౌందర్య పరిరక్షణలోనూ గులాబీల పాత్ర ఎంతో ఉందంటు న్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందామా?

నల్లటి వలయాలు దూరం... కళ్ల కింద వలయాల సమస్యకు చెక్ పెట్టడానికి గులాబీలను ఉపయోగించవచ్చు. కొద్దిగా రోజ్‌వాటర్‌ని తీసుకొని అందులో కాటన్‌ను ముంచి కళ్లకింద మృదువుగా మర్దన చేయాలి. ఇలా కనీసం రెండు రోజులకోసారి చేస్తే ఫలితం ఉంటుంది. గులాబీ రేకల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయి.

**క్లెన్సర్‌గానూ :..** గులాబీ మంచి క్లెన్సర్‌గా కూడా పని చేస్తుంది. రోజ్‌వాటర్ మన ముఖంపై ఉన్న జిడ్డుని, పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుంది. అంతేకాదు.. గులాబీ రేకల్లోని సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని తేమగా ఉంచేందుకు సహకరిస్తాయి. అందుకే స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్‌వాటర్ లేదా కొన్ని గులాబీ రేకలను వేసుకుంటే చర్మం మెరుపును సంతరించుకుంటుంది. విటమిన్ 'సి' పుష్కలం... గులాబీల్లో విటమిన్ 'సి' శాతం ఎక్కువ. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేసి అతినీల లోహిత కిరణాల నుంచి రక్షణ కల్పిస్తుంది. అందుకే ఎండలోకి వెళ్లేముందు రోజ్‌వాటర్ అప్లై చేసుకొని వెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. అంతేకాదు. గులాబీ ట్యాన్‌ని కూడా తొలగిస్తుంది. దీనికోసం కీరా దోస, గులాబీ, గ్లిజరిన్‌లు కలిపిన ప్యాక్‌ని వేసుకుంటే ఫలితం ఉంటుంది.



**జుట్టు ఆరోగ్యానికి ...** గులాబీల్లో ఉండే సహజ సిద్ధమైన కండిషనింగ్ గుణాలు జుట్టును పట్టుకుచ్చులా మెరిసేలా చేస్తాయి. దీనికోసం మీరు వాడే షాంపూ లేదా కండిషనర్‌లో కొన్ని చుక్క రోజ్ వాటర్ కలుపుకొంటే సరి లేదా గులాబీ రేకల పేస్ట్‌ను జుట్టుకు, కుదుళ్లకు పట్టించి కాసేపయ్యాక తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : ఎమ్మెల్యే






**పీలేరు,కె.వి.పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కలికిరి, కె.వి పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో గురువారం ప్రజా సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రధాన పాత్ర పోషించాల్సి న అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి సత్వర స్పందనతో పరిష్కార మార్గాలను చూపించాలని సూచించారు.ప్రజలు తీసుకొచ్చిన వివిధ అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులను సమస్య తెలియజేస్తూ పరిష్కార మార్గాన్ని చూపించారు. కార్యాలయాలకు వచ్చిన ప్రజలకు గౌరవంగా పలకరించి వారి సమస్యలు విని అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తేనే ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమాలు ప్రజలకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమీక్షా సమావేశంలో ఆయన అధికారులను తెలియజేశారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా పలకరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు రైతులు కూటమి నాయకులు కార్యకర్తల సమస్యలు తమ పరిధిలో ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులకు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవని దీన్ని గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజలు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పంపిణీ



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన ఎంపీపీ స్కూల్ నందు రాయచోటి వీరభద్ర స్వామి ఆలయ ఈవో సహకారంతో రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎంఈఓ చక్రి నాయక్ బుధవారం పలకలు పంపిణీ చేశారు సందర్భంగా ఎంఈఓ చక్రే నాయక్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యాదానం చాలా గొప్పదని విద్యార్థులకు పలకలు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు విద్యార్థి మెటీరియల్ అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. దాతలు ఇలాంటి కార్యక్రమాలు చేయబడడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్ ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఏమి రెడ్డి సుబ్బారెడ్డి రాధా రాణి సువర్ణముఖి ముఖ్య రహమద్ గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లమాపురంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు




**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైవి యూనివర్సిటీ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం తాళ్ళమాపురం గ్రామములో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొండారెడ్డి పాల్గొని ప్రారంభ ఉపన్యాసం గావిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కొనియాడారు. అలాగే కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు గ్రామంలో ఏడు రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వారి సేవలు అందిస్తారని, మొదటి రోజు సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ కుమారి,తెలుగు ఉపాధ్యాయులు అంకాలు కొండయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు సేవా దృక్పథాన్ని దాని ప్రాముఖ్యతను తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ విజయ రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని గ్రామంలోని జడ్పీ జడ్పీ హైస్కూల్లో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా..



**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్16 ప్రభాతవార్త:**
రంగసముద్రం మేజర్ పంచాయతీలో గల సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా కంపచెట్లను తొలగించాలని కాలనీ లోని ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం సుందరయ్య కాలనీ మొత్తం తిరిగి వారి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, వారు మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యను తెలియజేస్తూ కాలనీలో మురికి నీరు పోయే దానికి డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అలాగే రోడ్ల వెంట మొత్తం వీధుల వెంట కంపచెట్లు ఏర్పడి అనేక రకాలుగా వీటి వలన పాములు. తేళ్ల ఇళ్లల్లోకి వస్తున్నాయని వెంటనే మురికి కాలువలు శుభ్రం చేసి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని పూర్తిగా కంపచెట్లను తొలగించాలని వారి ఆవేదనను తెలియజేశారన్నారు. వీరి సమస్యల పైన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని, వీరి సమస్యను పరిష్కరించే విధంగా చూపుతామన్నారు.

## టపాసుల అంగళ్లు దగ్గర అన్ని ఏర్పాట్లు చేపిస్తాం



**కలసపాడు, అక్టోబర్16 ప్రభాతవార్త:**
టపాసుల అంగడి లైసెన్సు కలసపాడు మండలం మండలంలోని అంగడిలకు నలుగురు లైసెన్సుకు దరఖా చేసుకున్నారని మండల తహశీల్దార్ నాగవాహిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ అంగళ్ల దగ్గర అన్ని ఏర్పాట్లు చేపిస్తామని అలా చేయని యెడల వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అధిక రేట్లకు అమ్మిన అట్టి వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## కర్నూల్ తరలి వెళ్లిన కూటమి నాయకులు

**తంబళ్లపల్లె అక్టోబర్ 16 ప్రభాతవార్త ః**




కర్నూల్లో సూపర్ జీఎస్టి అభినందన పై ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు హాజరవుతున్న బహిరంగ సభకు మండలం నుండి కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఉదయం తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఎంపీడీవో పట్నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డిల ఆధ్వర్యంలో బహిరంగ సభకు బయలుదేరే బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చేనేత కార్మికులు, ఐకెపి సంఘ మిత్రలు, ఆశ వర్కర్లు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె సమస్యలు పరిష్కరించండి

**తంబళ్లపల్లె అక్టోబర్ 16 ప్రభాతవార్త ః**



నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐటి డిపి చైర్మన్ చింతకాయల విజయ్ కుమార్ని టిడిపి సీనియర్ నాయకుడు రెడ్డికోట బిఎంఆర్ కోరారు. గురువారం ఆయన మంగళగిరి పార్టీ కార్యాలయంలో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గం సంబంధించిన పలు రకాల సమస్యలను బిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన విజయకుమార్ పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## రెడ్డప్పరెడ్డి మృతికి శ్రద్ధాంజలి

**తంబళ్లపల్లె అక్టోబర్ 16 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీ పటం రెడ్డివారిపల్లె కు చెందిన జనసేన నాయకుడు పవన్ రెడ్డి తండ్రి రెడ్డప్పరెడ్డి మృతి చెందారు. గురువారం తంబళ్లపల్లె జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ రెడ్డప్ప రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట జనసేన నాయకులు పూజారి సురేంద్ర, దేవేంద్ర, మొలకలచెరువు మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సిద్ధమల్ రెడ్డి, ఎద్దుల నరసింహులు, లైఫ్ కేర్ గోవింద్, ఉత్తన్న, తోట చంద్రమోహన్, నాగేంద్ర, నాని జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిమడుగు పట్టదా!

**తంబళ్లపల్లె అక్టోబర్ 16 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తేలికపాటి వర్షాలకే నీటిమడుగు ఏర్పడుతోంది. కార్యాలయం లోపలికి వెళ్లడానికి అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై అధికారులు పట్టించుకోక పోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల అభివృద్ధి నిధులతో ఈ సమస్య పరిష్కరించాలని అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

## కోమిటివానిచెరువు కట్ట మరమ్మత్తు పనులు



మరమ్మత్తు పనులు చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
పట్టణంలోని ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న కోమిటివానిచెరువు రోడ్డు మరమ్మత్తు పనులు బహుజన యువసేన(బివైఎస్) ఆధ్వర్యంలో చేపట్టారు. చెరువుకట్ట మరమ్మత్తుల విషయంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ప్రజల కోసం బివైఎస్ నాయకులు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈసందర్భంగా బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ దెబ్బతిన్న చెరువుకట్ట రోడ్డుపై వాహనదారులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునేవారన్నారు. ఈ మార్గంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతుండడం వల్ల మరమ్మత్తు పనులు తాము స్వచ్ఛందంగా చేపట్టామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోమిటివానిచెరువు కట్ట మరమ్మత్తులు పటిష్టంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకేష్, జిలాని బాషా, రెడ్డిశేఖర్‌రెడ్డి, హరిక్రిష్ణ, ఉదయ్, సాయికిరణ్, జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఆధార్ అప్‌డేషన్



ఆధార్ అప్‌డేషన్ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మూడు రోజులుగా విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణ మూర్తి ఆధ్వర్యంలో జరుగుతోంది. విద్యార్థులకు ఆధార్ అప్డేషన్‌కు సంబంధించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో జరిగిన అండర్-19 విద్యార్థుల క్రీడాపోటీల్లో హ్యాండ్‌బాల్ విభాగంలో సెకండ్ఇయిర్ ఇంటర్ మీడియట్ విద్యార్థులు కుసుమ, నవ్యతేజ, రోహిణిలు రాష్ట్ర క్రీడలకు ఎంపిక కావడం పట్ల వారిని అభినందించారు. పీడి మురళీధర్‌రెడ్డి ద్వారా వారికి శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. గురువారం కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగించి వాటిస్థానంలో పూలమొక్కలను, ఇతర మొక్కలను లెక్చరర్ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అరికెల గ్రామ సచివాలయం తనిఖీ

**రామసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలంలోని అరికెల గ్రామ సచివాలయంను గురువారం డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం స్టాఫ్‌తో స్వామిత్వ సర్వే, ట్యాంకులు క్లోరైనేషన్, డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ మరియు వివిధ అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి, సర్పంచ్ దుర్గా లక్ష్మీదేవి సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులుపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ దుర్గ లక్ష్మీదేవి, పంచాయతీ సెక్రటరీ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్లు మర్మత్తులు చేపట్టండి



కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
ఇటీవల పద్ద వర్షాలకు పట్టణంలో రోడ్లన్నీ గుంతలమయంగా ఏర్పడి అధ్వాన్నంగా ఉన్నాయని మున్సిపల్ అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలంటూ సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ మదనపల్లె నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళీలు మాట్లాడుతూ పట్టణంలో ఎటుచూసినా రోడ్లన్నీ గుంతలమయంగా ఉండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్టాండు ప్రాంతాల్లోనే రోడ్లన్నీ పెద్దపెద్ద గుంతలుగా ఉండడం వల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణ పరిధిలో ఉన్న మున్సిపల్ ఆస్థులను కాపాడాలని, మున్సిపల్ ఖజానాకు నష్టాన్ని ఆపాలంటూ డిమాండ్ చేశారు. రెసిడెన్సియల్ ఏరియాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను తొలగించాలని, ఆసుపత్రుల వద్ద ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. పట్టణ పరిధిలో ఉన్న కురవంక, బాహుదానది, కోమిటివానిచెరువు పూర్తిగా కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. వారపుసంత, డెయిల్ మార్కెట్‌కు సంబంధించి టెండర్లు పెండింగ్‌లో ఉన్నాయని, టెండర్లు పెండింగ్‌లో ఉండడం వల్ల మున్సిపల్ ఖజానాకు రోజూ రూ.48వేలు, వారపుసంత వల్ల ఖజానాకు రూ.లక్ష నష్టం వాటిల్లుతుందన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయండి

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

**రామసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



వైసిపి నాయకులతో నిస్సార్‌అహ్మద్

మండలంలో నిర్వహించే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. గురువారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిసంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను నిర్వహిస్తామని నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అన్నీ కల్తీలే అన్నారు. ఇటీవల ములకలచెరువులో నకిలీ మద్యం కేసులో టిడిపి నాయకులు పట్టుబడిన విషయం తెలిసిందే అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో పేద ప్రజలకు ఇబ్బందులని తక్షణమే పిపిపి విధానానికి స్వస్థి పలకాలన్నారు. అనంతరం ఎంపిటిసి మస్తాన్ వారి ఇంట వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, ఎంపిటిసి మస్తాన్, వైసిపి యువ నాయకుడు దర్శన్‌గౌడ్, కుమార్‌నాయుడు, సర్దార్‌బాష, ఎస్‌సిసెల్ క్రిష్ణప్ప, కొమ్ము నారాయణస్వామి, శివ, అంబరీష్, ఇమ్రాన్, నాగప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం

**రామసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండల ప్రజాపరిషత్ కార్యలయ ప్రాంగణంలో గురువారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకంను అరికెల పంచాయతీ ఇన్చార్జి రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, ప్రవీణ్ పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతి ద్వారా ఉత్పత్తులైన తాజా కూరగాయలు, సామలు, కొర్రలు, రాగులు, అరికెలు ఊదరలు, జొన్నలు మొదలగు చిరు ధాన్యలు వాడకం వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించి,వాటి ఉత్పత్తులను వినియోగదారులకు కొనుగోలు చేయించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రెడ్డెమ్మ, గాయత్రి, పద్మావతి ప్రజలు పాల్గొన్నారు.

## ఆకలిరోజుగా జరుపుకొంటున్నాం

**నిమ్మనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఆకలిరోజులుగా జరుపుకొంటున్నట్లు రాష్ట్ర మహిళా యూనియన్ కార్యదర్శి శోభ అన్నారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో శ్మశానవాటికకు స్థలం లేదన్నారు. ఈనెల 2వ తేదినుంచి 16వ తేదిరకు మండలంలో ప్రతిరోజూ ప్రజాచైతన్యయాత్రలు ప్రతి గ్రామంలోనూ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యాత్రలో వారికి ఉన్నటువంటిసమస్యలను గుర్తించి పేదలకు భూములు పంచాలని, ప్రతి దళితవాడకు శ్మశానాలు ఏర్పాటు చేయాలని, రోడ్లు, కాలువలు మౌళిక వసతలు కల్పన చేయాలని, రేషన్‌కార్డు లేనివారికి కార్డులు అందజేయాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య విద్యను దూరం చేస్తే ప్రజలు క్షమించరు

**పీలేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో వైద్య విద్యను, వైద్యాన్ని పేదలకు దూరం చేస్తే ప్రజలు క్షమించరని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం వాల్మీకిపురం మండలంలోని జర్రావారిపల్లె పంచాయతీ వడ్డిపల్లె, అయ్యవారిపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్దేశించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పేదలు, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు వైద్య విద్యను, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలను సంతలో సరుకులు అమ్మినట్లు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేదలకు మెరుగైన వైద్యం, గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించడంలోనూ కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి, కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు అబ్దుల్ కలీమ్, కె. నరసింహులు, టీపీసీ సభ్యుడు శ్రీధర్ రాయల్, గ్రామ కమిటీల అధ్యక్షులు చిన్నోడు, ఎల్లారెడ్డి, సర్పంచులు జయచంద్ర, రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రశేఖర్, నాగార్జున, సురేష్ కుమార్ రెడ్డి, నాయకులు ఆనంద్, రవి, రఘు, రాజబాబు, రాయుడు, చలపతి, శ్రీరాములు, రమణ, మోహన్ రెడ్డి, శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

## ఎక్సైజ్ సురక్ష యాప్ పై అవగాహన

**సిద్ధవటం అక్టోబర్ 16 ప్రభాతవార్త**
నకిలీ మద్యం నియంత్రణ కొరకై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రొ, హి బిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో గురువారం మాట్లాడుతూ కల్తీ మద్యం నియంత్రణ కొరకై రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమల్లోకి తెచ్చిందని మద్యం కొనుగోలు చేసిన వినియోగదారులు మద్యాన్ని స్కానింగ్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తుందని భాకరాపేట సిద్ధవటం, మాధవరం గ్రామాల పరిధిలో ఉన్న వైన్ షాపుల వద్ద వినియోగదారులకు నకిలీ మద్యం పై అవగాహన కల్పించామని తెలిపారు.

## మోరాయించిన బ్యాంకు సర్వర్

**సిద్ధవటం అక్టోబర్16 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన సిద్ధవటంలో గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సర్వర్ మోరాయించింది. లావాదేవీలు స్తంభించిపోవడంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ సెలవు పెట్టగా ఇద్దరు సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. ఉదయం నుంచి సర్వేర్ పనిచేయలేదని మహిళ సిబ్బంది చెప్పగా అత్యవసర నగదు లావాదేవీలు జరగక ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. దాదాపు ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 50 మందికి పైగా బ్యాంకులో నిలుచొని ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు.

## వివాహిత మహిళ అనుమానాస్పద మృతి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**పీలేరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
సదుం మండల పరిధిలో చోటుచేసుకున్న వివాహిత మహిళ అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. సదుం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కె. విజయ (45) బుధవారం మృతదేహంగా లభించారు. సమాచారం ప్రకారం మృతురాలు పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న శశి ఆర్థో హాస్పిటల్లో ఉద్యోగం చేస్తూ, మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరారు. అయితే బుధవారం ఉదయం స్వగ్రామం సమీపంలోని మామిడి తోటలో ఆమె మృతదేహం గుర్తించబడింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె భర్త విదేశీ దేశమైన కువైట్‌లో పనిచేస్తున్నారు. తల్లి మృతితో పిల్లలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఉదయం పీలేరు పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయ్ కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పురుషోత్తం, గురునాథ్ తదితరులు మాట్లాడుతూ,"కొత్తకోట విజయ మృతి సహజం కాదని, ఆమెను హత్య చేసినట్లు అనుమానం కలుగుతోంది. పోలీసులు నిజాయితీగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి కఠిన శిక్ష విధించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఆమె ఇద్దరు కుమారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, ప్రజా సంఘ నాయకులు, గిరిజన ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నవంబర్ 3 నుంచి జాతీయ సదస్సు

**రాజంపేట,అక్టోబర్16 ప్రభాతవార్త**
అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్థిరత్వం వైపు మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఉద్భవిస్తున్న సాంకేతికతలు" అనే అంశంపై జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.డి.పి.) పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రోచాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి గురువారం విడుదల చేశారు. విడుదల చేసిన మొదటి పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎం. వి. నారాయణ, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్, డా. బి. జయరామి రెడ్డి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం అడ్మిషన్ల డీన్, డా. జి. సురేశ్ బాబు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, అలాగే సమన్వయకర్తలు డా. బి. దేవ రాజ్ నాయక్ మరియు కె. అజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఆరు రోజుల జాతీయ స్థాయి ఎఫ్.డి.పి. కార్యక్రమం అన్నమాచార్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 8 వరకు ఆన్‌లైన్ రూపంలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు, దేశంలోని ప్రముఖ ఐఐటీలు, ఎన్ఐటీలకు చెందిన ప్రొఫెసర్లు పరిశ్రమ నిపుణులు పాల్గొననున్నారు.

## జీఎస్టీ అమలు చేయాలి

**సుండుపల్లి,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ల్యాబ్‌లలో సూపర్ జీఎస్టీని అమలు చేయాలని హెల్త్ సూపర్వైజర్ సదాశివరెడ్డి, ఏఎన్ఎంలు నీలిమ, అంజనమ్మలు నిర్వాహకులకు సూచించారు. గురువారం సుండుపల్లె మండలంలోని తిరుమల, రియా, మురళి ల్యాబ్‌లలో సూపర్ జీఎస్టీపై పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో అమల్లో ఉన్న జీఎస్టీతో పోలిస్తే సూపర్ జీఎస్టీ విధానం మార్పులను స్థానికల కు వివరించారు. ల్యాబ్‌లకు వచ్చే ప్రజలకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌రెడ్డి పై కేసులు నమోదు చేయాలి

**బద్వేలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



పట్టణంలో చంద్రశేఖర్‌రెడ్డి ఎటువంటి విద్యార్థి సంఘంలో లేకుండా విద్యార్థి సంఘం అని పేరు చెబుతూ జిల్లా ఆఫీసర్లకు ఫోన్ చేసి బెదిరిస్తున్నాడని, అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ సి నారాయణ, ఎస్సీ ఎస్టీ ఎంఫోర్‌మెంట్ కమిటీ చైర్మన్ మునెయ్య, సీనియర్ దళిత నాయకులు కేశవయ్యలు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి ఎస్సీ బీసీ హాస్టల్స్ వార్డెన్స్ పై జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసి వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు ఇతను మాటలు నమ్మకుండా వారు స్వయంగా వెళ్లి తప్పు చేస్తున్నటువంటి అధికారులను నిలదీయాలని ఇలాంటి తప్పుడు వ్యక్తుల మాటలు విని అధికారులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని, అతనిపైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

## ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

**మైదుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
కడప జిల్లా మైదుకూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ధీరజ్ రెడ్డి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన కల్పించారు.కల్తీ మద్యము ఇటీవల కాలంలో దొరికిన కారణంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను అందుబాటులోకి తెచ్చారని ప్రతి సామాన్య ప్రజలు ఈ యాప్ ను ప్లే స్టోర్ లో డౌన్లోడ్, చేసుకొని మద్యం నాణ్యతను సరైనదో కాదో పరిశీలించవచ్చునని వైన్ షాప్ యజమానులకు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తూ అలాగే నాటు సారాయి కానీ, ఇతర రాష్ట్ర మద్యం కు సంబంధించిన సమాచారం ఏదైనా ఉన్నచో సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యాంగా ఉంచుతామని తెలిపారు.

# మౌలిక వసతులపై ఆరా తీసిన ఎంపిడిఓ




బద్వేల్ అర్బన్, అక్టోబర్ 16 , ప్రభాతవార్త

బద్వేలు మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో ఎంపీడీవో మల్లేశ్వరి గురువారం గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పర్యటించారు. గ్రామములో నెలకొన్న పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఉంటే ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది అది మీకు తెలియదా అని వారిని మందలించారు. అలాగే మెంటా వారి వీధిలో వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో త్వరలో నూతన రథం తిరుగుతున్న కారణంగా ఇక్కడ అడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు పరిశుభ్రత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ పాలెం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చాటకొండు సత్య సంజీవ కుమార్ ,టిడిపి నాయకులు ఒంటె పీరయ్య, శ్రీనివాసులు, సుబ్బయ్య, కిషోర్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణ ఒలంపియాడ్ స్కూలులో కాంపిటీషన్ ప్రోగ్రాం




బద్వేలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బద్వేల్ స్థానిక తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియా స్కూల్ నందు MOC మాస్టర్ ఒరేటర్ కాంపిటీషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలిగి తీయడానికి, ప్రతి ఒక్క విద్యార్థి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడడానికి, భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొనే ఇంటర్వ్యూలకు ఈ MOC ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. MOCలో గెలుపొందిన విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులచే సర్టిఫికెట్ మరియు మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, కోఆర్డినేటర్ వినోద్, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ స్వాతి, అకడామిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, రాజేశ్వరి, భారతి, ఏవో శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేతుల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం




మైదుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

డేటాల్ బనేగా స్వస్త్ ఇండియా క్యాంపెయిన్, డేటాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా రెకిట్ సహకారంతో సార్డ్స్ ఎన్జీఓ ఆధ్వర్యంలో మైదుకూరు కేజీబీవి పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కార్యాలయం మేనేజర్ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ భోజనానికి ముందు, మలవిసర్జన వెళ్ళి వచ్చిన తర్వాత, ఆటలు ఆడిన తరువాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని, తద్వారా మనకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవని, హ్యాండ్ వాష్ చేసుకునే ఏడు రకాల పద్ధతులను విద్యార్థుల చేత చేసి చేపించారు. ఈ సంవత్సరం నేనే మార్పు" అనే థీమ్ ద్వారా మనం సంకల్పం వ్యక్తం చేసి పరిశుభ్రత అవగాహనను పెంచే బాధ్యత స్వీకరించాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత అంశాల మీద నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సార్డ్స్ ఎన్జీఓ రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు వర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లె గంగ జాతరలో శ్రీనివాసరాజు




రాజంపేట,అక్టోబర్16 ప్రభాతవార్త

మండలంలోని బోయినపల్లి లో గంగ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా ప్రధాన రహదారి వెంట విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు గంగజాతరలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎల్లటూరి శ్రీనివాసరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహోత్సవం కమిటీ సభ్యులు మేరువ సుబ్బరాయుడు, మేడా జానకి రామయ్య, నల్ల బాబు, బొడిచెర్ల సుబ్బరాయుడు, పొట్టు శంకరయ్య, మేడా శ్రీకాంత్, ద్వారక , రాజంపేట జనసేన నాయకులు, మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మోలా, గాజుల కులాయప్ప, గూడూరు శ్రీనివాసులు, వెలిగండ్ల శ్రీనివాసరాజు, సాయిరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల రక్షణ, విద్య, సాధికారతే లక్ష్యం

వేంపల్లె:అక్టోబర్ 16:(ప్రభాత వార్త)



ఆడపిల్లల రక్షణ, విద్య, సమానత్వం, సాధికారతే లక్ష్యంగా సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తాళ్లపల్లి పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్(డిహెచ్ఇఓ) షఫిఉన్నిషా అన్నారు. గురువారం పిహెచ్సి పరిధి లోని ఏపి రెసిడెన్షియల్ గురుకుల మైనారిటీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు వంటివి అన్యాయాలను నిరోధించడం, ఆడ పిల్లలను విద్య ను అందించడం, సమాజంలో వీరిని గౌరవించేలా ప్రజల్లో అవగాహన కల్పిం చడమే సేవ్ గర్ల్ చైల్డ్ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. దేశంలో 2011 జనా భా లెక్కల ప్రకారం వెయ్యి మంది మగ పిల్లలకు 918 మంది మాత్రమే ఆడ పిల్లలు ఉన్నారన్నారు. దీనితో అసమతుల్యత ఏర్పడి సామాజిక సంక్షోభం వ స్తుందన్నారు. ఆడ పిల్లలను సంరక్షించి, చదివించాలనే ఉద్దేశంతో 2025, జనవరి 22న బేటి బాచావో బేటి పడావో కార్యక్రమాన్ని దేశ ప్రధాని ప్రారం భించారన్నారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఒక వేళ నిర్వహిస్తే భారీ జరిమానాతో పాటు 3 ఏళ్ల జైలుశిక్ష విధిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, సిహెచ్ఓలు వెంకటరత్నం, రమాదేవి, సూ పర్వైజర్ అంకయ్య, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎం స్వర్ణ, ఆశాలు, విద్యా ర్థినిలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్

బద్వేల్ అర్బన్ ,అక్టోబర్ 16, ప్రభాత వార్త



బద్వేల్ పురపాలక కార్యాలయం ఆవరణలో గురువారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి వెదురు, గోరింట,బురగ చెట్లతో న్యాచురల్ కాంపౌండ్ కోసం చెట్ల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయీం అలీ మొక్కలు ఇవ్వడంతో పాటు టెక్నికల్ సపోర్ట్ చేయడం జరిగినదనీ, కావున ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి గ్యార్మి మహోత్సవాలు

దువ్వూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోనూ అలాగే కాన గూడూరు, గుడిపాడు గ్రామాల్లో గురువారం శ్రీ హజరత్ మహబూబ్ సుభహాని దస్తగిరి స్వామి గ్యార్మి పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మూడు గ్రామాల్లో జెండా పండుగను గావించారు. అలాగే దువ్వూరులో బంగారు పీరు చావిడి వీధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి ఉర్దూ బడి వద్ద నుంచి దస్తగిరి స్వామి దర్గా వరకు జెండా ఊరేగింపును మేళతాళాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ పాల్గొన్నారు.



## రాష్ట్ర వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

రామసముద్రం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :



మండలంలోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అర్చన, నోమీషా అనే విద్యార్థులు రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పీడి ఇందిర మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా పలమనేరులో జరిగిన అండర్-19 జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారన్నారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్, ఛైర్మెన్ బాలాజి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## వైవియు స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలింటరుగా శ్రావణి



అవార్డు అందుకుంటున్న రాజంపేట డిగ్రీ కళాశాల బాలిక శ్రావణి

రాజంపేట,అక్టోబర్16 ప్రభాతవార్త

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతూ ఎన్ఎస్ఎస్ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు యోగివేమన యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలింటరుగా శ్రావణి ఎంపికైంది. ఈ మేరకు గురువారం తృతీయ సంవత్సరము బాటనీ చదువుతున్న డి.శ్రావణి కి ఎన్ఎస్ఎస్ వాలంటరు యోగివేమన యూనివర్సిటీ స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలెంటరుగా ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఈఅవార్డును అందుకున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్. రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి పురుషోత్తం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి పురుషోత్తం మాట్లాడుతూ ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాళ్ళింటరుగా ఎన్నికైన శ్రావణి అనేక అవగాహన కార్యక్రమములు, ఆరోగ్యము, పరిశుభ్రత మొదలైన అంశాలపై ప్రజలలో చైతన్యాన్ని కల్పించినట్లు తెలిపారు . అంతేకాకుండా మొక్కలను నాటడంలోనూ, ప్లాస్టిక్ నిర్మూలనలోనూ, పాల్గొనడం వలన ఈ అవార్డుకు ఎంపికైనట్టు తెలిపారు.

## నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పీలేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త:

అండర్ 19 రాష్ట్ర స్థాయి నెట్బాల్ బాలికల విభాగానికి మండలంలోని కొత్త మంచూరు ఉన్నతపాఠశాల. ముగ్గురు విద్యార్థినిలు అపర్ణ, అలేఖ్య, గాయత్రీలు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ప్రకాష్, పీడీ రెడ్డి వర ప్రసాదు గురువారం తెలిపారు .మదనపల్లె నియోజకవర్గంలో ని సీటీఎం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 10, నెట్బాల్ పోటీలలో బాలికల విభాగంలో మంచూరుకు చెందిన ముగ్గురు విద్యార్థు ఆపర్ణ, అలేఖ్య, గాయత్రిలు ఎంపికైనట్లు వారు తెలిపాదు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 10 నెట్బాల్ పోటీల్లో నీరు పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక విద్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేసి ఎంపికైన విద్యార్థినులకు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాదర్వతి, చంద్రశేఖర్: శాస్త్రి, పక్షిల్ అహమ్మద్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వనరులపై శిక్షణ

దువ్వూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు కల్పించుకునే విధంగా రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులు పెంపొందించుకోవడం వాటిని గ్రామ అభివృద్ధికి కేటాయించుకునేందుకు వీలుగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, డిజిటల్ అసిస్టెంట్ లకు శుక్రా, శనివారాలు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

## వార్షిక ప్రణాళిక శిక్షణా తరగతులు.

చిట్వేలి,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి 2025-26 ఏడాదికి గాను అండర్ ఆర్ జి ఎస్ఏ ద్వారా వార్షిక ప్రణాళిక శిక్షణా తరగతులను అక్టోబర్ 17 మరియు 18 రెండు రోజుల పాటు స్థానిక ఎంపీడీవో సభా భవనంలో నిర్వహించినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. పంచాయతీలలో అవసరమైన పనులతో పాటు, ఆదాయ వనరులను గుర్తింపు, అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను చర్చించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పకుండా హాజరు కావాలన్నారు. వారి హాజరు బాధ్యత గ్రామ కార్యదర్శులదేనని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు.

## సృష్టిలో ప్రతి జీవికీ ఆహారం అవసరం

వేంపల్లె :అక్టోబర్ 16:(ప్రభాత వార్త)

సృష్టిలో జీవిస్తున్న ప్రతి జీవికీ ఆహారం అవసరమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం 14 అధికారి డా.తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం జాతీయ సేవా పథకం 14 ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం మితంగా తీసుకుంటే ఔషధంలా పని చేస్తుందన్నారు. నేటి తరం జీవన విధానంలో ప్రాచాత్య సంస్కృతికీ అలవాటు పడి సాంప్రదాయ సమతుల్యమైన ఆహారం తీసుకోవడం లేదన్నారు. ఎక్కువగా జంక్ ఫుడ్ కీ అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నట్లు వివరించారు. చిన్న వయసులోనే కంటి చూపు తగ్గడం, రక్తహీనత, బలహీనత, కీళ్ల నొప్పులు, తల వెంట్రుకలు తెల్లగా మారడం వంటి అనర్థాలు చోటు చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో పాటు తగిన నీరు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె. దీప్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ప్రయోజనం

ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి

పీలేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త:

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపుతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామమూర్తి తెలిపారు. గురువారం పీలేరులో ఎంవిఐ అధికారిణి ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాహనదారులు, వాహన డీలర్లు, డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజలు స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి పీలేరు క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎంవిఐ కార్యాలయంలో జరిగిన అవగాహనా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసి ఛైర్మన్ రామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వాహన రంగంపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించడం ద్వారా జీఎస్టీ సడలింపులు చేయడం, డ్రైవర్లు, చిన్న వ్యాపారుల జీవనోపాధికి ఊతమిస్తోందన్నారు. అలాగే ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. విజయ కుమారి మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో వాహనాల రిజిస్ట్రేషన్, బీమా తదితర వ్యయాలు తగ్గుతాయని, ప్రజలు చట్టబద్ధంగా వాహనాలు నడపడం ద్వారా రోడ్డు భద్రతను కాపాడాలని తెలిపారు. అలాగే, ఎంపీడీవో శివశంకర్, జీఎస్టీ ఆఫీసర్ శివయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొస్తున్న ఆర్థిక సడలింపులను ప్రజలు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ టీం సభ్యులు ఏ. చందన జ్యోతి, సివిఏపియు బృంద సభ్యులు శ్వేత, స్వాతి, విష్ణు ప్రియ, లీల, బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోధసావలి, జిల్లా ఉపాధ్యక్షులు మూడే రమణనాయక్, వెంకటేష్, నాగయ్య, సుబ్బయ్య, మరో ఆటో యూనియన్ నాయకుడు చాంద్ బాష (చాను), ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాల డీలర్లు, యజమానులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విరూపాక్ష స్వామి ఆలయంలో అన్న సంతర్పణ కార్యక్రమం



సుండుపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :

అయ్యప్ప గోవింద మాలాధారణ భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం మండల కేంద్రంలోని విరూపాక్ష చెన్నకేశవ శివాలయం లో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆలయ అర్చకుడు హరికృష్ణ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయంతో మాలాధారణ భక్తులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే గురువారం నుండి భక్తులకు అన్న సంతర్పణ భిక్ష ఏర్పాటు చేశారు. గురువారం తిరుమల మందుల షాపు నిర్వాహకులు రమేష్ కుటుంబ సభ్యులచే అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. కావున అయ్యప్ప గోవింద మాలాధారణ స్వాములు ప్రతిరోజు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని గురు స్వాములు కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ధనుంజయ రెడ్డి,వెంకట్ నాగులు, నిర్వాహకులు రెడ్డప్ప నాయుడు, భగీరథరెడ్డి, జెసిబి రాజా, రెడ్డయ్య రాజు, చంద్రమోళి భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 16, ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అబ్రహం సిఐ లింగప్ప సూచించారు.గురువార0 పట్టణంలోని శ్రీ చైతన్య జానియర్ డిగ్రీ కళా శాలలనందు కరస్పాండెంట్ మన్యం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో "సైబర్ నేరాలపై అవగాహనా సదస్సును నిర్వహించ డం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పట్టణ సి. ఐ లింగప్ప విద్యార్థినీ, విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ సైబర్ నేరగాళ్ళు తెలియని కాల్స్, సందేశాల ద్వారా వ్యక్తులను బెదిరించడం, సోషియల్ మీడియాలో నకిలి వెబ్‌సైట్లను ఉపయోగించి అను సరించడం, బెదిరించడం, నకిలీ ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రజలను దోచుకోవడం, వ్యక్తి గత డేటాను సేకరించుకొని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం వంటి పలురకాలైన సైబర్ నేరాలకు పాల్పడు తుంటారని తెలుపుతూ ప్రతిఒక్కరు 1930 అనే ఆన్లైన్ సహాయ నంబరునుపయోగించుకొని ఇలాంటి నేరాలనుంది బయట పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంతో విద్యార్థినీ విద్యార్థులతోపాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, . నరసింహులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూటమితోనే అభివృద్ధి పాలన సాధ్యం

వేంపల్లె :అక్టోబర్ 16:(ప్రభాత వార్త)

టిడిపి కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం ప్రధాన రోడ్ల పనులపై ఆయన సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని తమ ప్రభుత్వం ఓ వైపు ప్రజా సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. విజనరీ కలిగిన నేత సిఎం చంద్రబాబు అని, ఆయన సారథ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జి బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. తమ మంచి ప్రభుత్వంతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ ఇఇ ఎం.కే.మాధవి, డీఇ వేణుగోపాల్, ఏఇ మనోహర్ రెడ్డి, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, మాజి కార్పరోషన్ డైరెక్టర్ షబ్బీర్, మాజి గ్రంధాలయం ఛైర్మన్ బాలస్వామిరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, మహమ్మద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

